ప్రతి గడపకూ సంక్షేమం

తుక్కుగూడలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ బీసీ మోర్చా అధ్యక్షుడు బంటు రమేశ్ తదితరులు

- నా బలం బలగం నియోజకవర్గ ప్రజలే
- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, నవంబర్ 1: తెలంగాణలో రాజకీయాలకు అతీతంగా.. ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌ను ఆదరించి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. బుధవారం మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడకు చెందిన బీజేపీ బీసీ మోర్చా అధ్యక్షుడు బంటు రమేశ్ తన అనుచరులతో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం మంత్రి బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి, మహిళల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచకుండా ఉండి, తిరిగి ఎన్నికల ఫలితాలు రాగానే ధరలు పెంచుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌ను రూ.955కు ఇస్తే.. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రూ. 4 వందలకే అందజేస్తామన్నారు. మహేశ్వరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ పార్టీ గెలవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఆదరించి.. మరోసారి మీ గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. శంషాబాద్ నుంచి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు రూ. 6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడుతామని తెలిపారు. మరో హైటెక్ సిటీగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్నపూర్ణగా మారిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భవాని వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బాదావత్ రవినాయక్, లావణ్య రాజు ముదిరాజ్, తేజస్విని శ్రీకాంత్ గౌడ్, సుమన్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామ్యూల్‌రాజు , నాయకులు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష

బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, నవంబర్ 1: కార్యకర్తలే పార్టీకి శ్రీ రామరక్ష అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యా నగర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి అరెకపూడి గాంధీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని తెలిపారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ గూడు చెదిరిందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, బీఆర్ఎస్‌లో ప్రతి ఒకరికి మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు.

ప్రతిపక్షాలు ప్రజలకు చేసిందేమీలేదు

ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కూకట్‌పల్లి కాంగ్రెస్ నేతలు పద్మారావు, రాజ్‌కుమార్, కృష్ణ తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 1 : ప్రతిపక్షాలు ప్రజలకు చేసిందేమీ లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎన్‌కెఎన్ ఆర్ గార్డెన్‌లో కూకట్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పాలన అధ్వానంగా ఉందని.. రాష్ట్రంలో అమలవుతున్న ఏ సంక్షేమ పథకాలు కూడా అక్కడ అమలు కావడం లేదన్నారు. కర్ణాటకలో మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ అన్నదమ్ముల వలే కలిసిమెలిసి జీవిస్తున్నారని, కాంగ్రెస్, బీజేపీలకు అధికారాన్ని అప్పగిస్తే రాష్ట్రాభివృద్ధి ఆగిపోతుందన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్‌కు చెందిన తన్నీరు పద్మారావు, రాజ్‌కుమార్, కృష్ణలతో పాటు 100 మంది నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలానగర్, శ్రీశ్రీనగర్‌లకు చెందిన యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ మురళీకృష్ణతో పాటు 50 మంది నేతలు బీఆర్ఎస్‌లో చేరారు.

ఎమ్మెల్యే మాగంటికి బ్రహ్మరథం

జూబ్లీహిల్స్, నవంబర్ 1: ప్రజా సంక్షేమ పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. బుధవారం యూసుఫ్‌గూడ డివిజన్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు హాజరై మాగంటి హ్యాట్రిక్ సాధించాలని నినదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రజలు ప్రచారానికి బ్రహ్మరథం పట్టారు. బస్తీలు, కాలనీల్లో చేపట్టిన ప్రచార పాదయాత్రలో ప్రజలు పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

ఎల్బీనగర్, నవంబర్ 1 : ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చంపాపేట ఉదయ్‌నగర్ కాలనీలో, హస్తినాపురం శ్రీరాంనగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు, నాగోలు డివిజన్ రాక్‌టౌన్ కాలనీ పార్కులో వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. చంపాపేట ప్రాంతంలో గతంలో చిన్నపాటి వర్షం పడితే చాలు కాలనీలు అతలాకుతలం అయ్యేవని, తాను ప్రత్యేక చొరవ తీసుకుని ఎస్ఎన్‌డీపీ పథకం ద్వారా నాలాల నిర్మాణం చేసి విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం కాలనీవాసులకు ముంపు సమస్యలు తీరాయన్నారు. ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, మరోసారి దీవించాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ శాఖ
2వ అంతస్తు, TSRTC బిల్డింగ్ కమ్యూటర్స్ అమినిటీ సెంటర్, కోఠి, హైదరాబాద్-500 095
టెలిఫోన్స్: 040-24651352, ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

స్థిరాస్తి అమ్మకం కోసం అమ్మకం ప్రకటన
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ {ఎన్‌ఫోర్స్‌మెంట్} రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తులు **రుణగ్రహీత:** M/S సాయి సర్వీస్ కోటింగ్ టెక్నాలజీస్, భాగస్తులు: శ్రీ మేక సూర్య హర్షవర్ధన్, శ్రీ మేక సుభాష్ చంద్ర, శ్రీమతి మేక ఝాన్సీ విశాలాక్షి & శ్రీ కోనేరు బసవ వెంకట సుబ్బారావు నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి **21-10-2023 నాటికి రూ. 9,00,21,461/-(తొమ్మిది కోట్ల ఇరవై ఒక్క వేల నాలుగు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్ట్ రేట్ ప్రకారం 22-10-2023 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా రాబట్టుకొనుట కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **11-12-2023**న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది.

ఏవేని తెలిసిన తాకట్టు రుణభారాలతో స్థిరాస్తి సంక్షిప్త వివరణ

జిల్లా రిజిస్ట్రేషన్ మెదక్ ఎట్ సంగారెడ్డి పరిధిలో G.P. పాశమైలారం (గ్రా) మండలం పటాన్‌చెరు Z.P.P. మెదక్ ఎట్ సంగారెడ్డి పరిధిలో ఎ.పి. మెదక్ జిల్లా, పాశమైలారం (గ్రా॥)లో IDA ఫేజ్ I వద్ద గల 1244.9 చ.మీటర్లకు సమానమైన 1488.9 చ.గజాల విస్తీర్ణం ఏరియా, సర్వే నం. 340లో ప్లాట్ నం. 10/E పై గల ఫ్యాక్టరీ భూమి & భవనం మొత్తం. ఉత్తరం: ప్లాట్ నం. 10/F, తూర్పు: 18.3 మీటర్లు వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 10/D, పడమర: షెడ్ నం. 29.

(ఆస్తి M/s సాయి సర్వీస్ కోటింగ్ టెక్నాలజీస్‌కు చెందినది. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 1057/2001, తేది:19-02-2001, SRO సంగారెడ్డి వద్ద నమోదైనది.)

రిజర్వు ధర : రూ. 2,99,00,000/-; బయానా : రూ 29,90,000/-; బయానా చివరి తేది:10-12-2023; బిడ్ పెంపుదల రూ. 5,00,000/-; వేలం తేది: 11-12-2023; సమయం: ఉ॥ 11.00 గం. నుండి సా॥ 04.00 గం॥ వరకు.
ఆస్తి ఐడి: SBIN200057933060

గమనిక: ఎ) అన్ని వర్తించు పన్నులు, విద్యుత్ బిల్లులు, మొదలగునవి గెలుపొందిన బిడ్డరు భరించాలి.
1) పై ఆస్తి ఇ-వేలంలో పాల్గొనుటకు వేలం తేదీకి ముందుగా **http://ibapi.in->Bidders Registration** లేదా బ్రౌజర్‌లో **URL: https://www.mstcecommerce.com/ Auctionhome/ ibapi/index.jsp** అని టైపు చేయుట ద్వారా కాగోరు బిడ్డర్లు తమకు తాము నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.
2) నిర్వహించబడే వేలం కొరకు ప్రాసెస్ విధానం తెలుసుకొనుటకు **"Buyer Guide for Login & Registration"** సెక్షన్‌లో ఏర్పాటు చేయబడిన వీడియోలు / ఫోటోలు డౌన్‌లోడ్ చేసుకొనుటకు కాగోరు కొనుగోలుదారులకు సూచించడమైనది.
3) అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **URL: https://ibapi.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను దర్శించి, వేలం తేదీని **ALL** అని, బ్యాంక్‌ను **SBI BANK** అని సెలెక్ట్ చేసి, నియమ నిబంధనలను యాక్సెస్ చేసి ఆస్తిని సెర్చ్ చేయాలి.
4) తదుపరి వివరాల కొరకు **10-12-2023**న సా॥ **5.00** గం.లోగా ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదేని పనిరోజున దిగువ అధికారులను సంప్రదించగలరు:
1. శ్రీమతి కె.గీతలక్ష్మి, మేనేజర్: మొబైల్ నెం. 8019129092 2. శ్రీ T.M. జయరాముడు, చీఫ్ మేనేజర్: మొబైల్ నెం. 9494431902

తేది: 01-11-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- TM. జయరాముడు, అభీకృత అధికారి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచి-1 (కోడ్-05172), రెండవ అంతస్తు, టిఎస్ఆర్‌టిసి కంప్యూటర్ ఎమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ - 500095, తెలంగాణ రాష్ట్రం. ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

APPENDIX - IV A [See proviso to Rule 8(6)]
ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా **ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)** ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **ఋణగ్రహీత: 1. శ్రీ ముల్గే ఉత్తమ్ రావు, తండ్రి : శ్రీ ముల్గే రఘునాథరావు,** మరియు **2) శ్రీమతి ముల్గే రేఖ, భర్త: శ్రీ ముల్గే ఉత్తమరావు,** ఇ.నెం. 7-763/2, సుభాష్ నగర్, ఐడిఎ, జీడిమెట్ల, సిఎటి బిల్డింగ్ దగ్గర, హైదరాబాద్ - 500055. వారి నుండి రావల్సిన బకాయి **తేది. 03.10.2023** నాటికి **రూ. 1,01,47,320/-** (అక్షరాల ఒక కోటి ఒక లక్షా నలభై ఏడు వేల మూడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) + **తేది. 04-10-2023** నుండి తదుపరి వడ్డీ మరియు వ్యయాలు మొదలగునవి రాబట్టుకొనుటకు సెక్యూర్ క్రెడిటార్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారియైన సెక్యూర్డ్ క్రెడిటార్‌చే **లాంఛనాత్మక స్వాధీనత** చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **తేది. 20-11-2023** న **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతి పై విక్రయించబడును.

ఆస్తి ఐడి - SBIN77750958762 :- తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ - గండి మైసమ్మ మండలం, మల్లంపేట గ్రామం మరియు గ్రామ పంచాయితీ వద్ద సర్వే నెం.లు 200, 203, 204, 205, 212, 213, 215/ఎ, 229, 230, 248, 249, 250, 251, 252 & 254, ప్లాట్ నెం.203 లోని 66.62 చ॥గ॥లు లేదా 55.69 చ॥మీ॥లు (673.0 చ॥గ॥ల మొత్తంలో) అవిభాజ్యపు వాటా భూమి విస్తీర్ణంలో "శ్రీ లక్ష్మీ నివాస్" అను పేరు గల భవనం 4వ అంతస్తు నందు 2380 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియా & కార్ పార్కింగ్‌తో సహా), ఇ.నెం. 1-30/2/ఎస్ఎల్/పి401తో గల ఫ్లాట్ నెం. 401 యావత్తు ఆస్తి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ ఎస్ఆర్ఓ వద్ద తేది. 08.08.2018న రిజిష్టరు కాబడిన రిజిష్టరు సేల్ డీడ్ నెం.17591/2018 ప్రకారం శ్రీ ముల్గే ఉత్తమ్ రావు, తండ్రి : శ్రీ ముల్గే రఘునాథ రావు గారి పేరున కలదు. **ప్లాట్ హద్దులు : ఉత్తరం :** 40' రోడ్డు, **తూర్పు :** ప్లాట్ నెం.202, **దక్షిణం :** ఇరుగు పొరుగు వారి భూమి, **పడమర :** ప్లాట్ నెం.204 మరియు **ఫ్లాట్ హద్దులు : ఉత్తరం :** మెట్లు & టెర్రాస్, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై

రిజర్వు ధర: రూ. 68,50,000/- ధరావత్తు: రూ. 6,85,000/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 20-11-2023, ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది. 06.11.2023 నుండి 18.11.2023 వరకు, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

1. అధీకృత అధికారి వద్ద గల సమాచారం & వివరముల ప్రకారం సదరు ఆస్తి పై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. అయిననూ ఆసక్తిగల బిడ్డర్లు స్వయంగా ఎన్‌కంబరెన్స్‌లు, వేలం వేయు ఆస్తి యొక్క టైటిల్ & క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలు/ ఆస్తికి సంబంధించిన వాటి గురించి బిడ్ సమర్పణకు ముందు తెలుసుకోవలెను. ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు, నియమాలకు ఆసక్తిగల బిడ్డర్లు **అధీకృత అధికారి, శ్రీ డి.జి. సురేష్ అత్రేయ, 9440201771, 73866 23173 మరియు బ్యాంక్ అప్రూవ్డ్ సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్** యొక్క వెబ్‌పోర్టల్ : **https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** హెల్ప్ లైన్ **+91-033-40645207, 40609118, 40645316, 22831002, 22891401, 22891005, 22901004, 22895064, ఇ-మెయిల్ ఐడి: helpdesk@mstcindia.co.in** వారిని సంప్రదించవచ్చును. **2.** ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను. **3.** ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది. **4.** ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ. 50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో **1% TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును అమ్మకంధారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెం. విధిగా నమోదు చేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును). **5.** అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ : **(a)"http://www.sbi.co.in" (b) https://ibapi.in** లో సంప్రదించండి.

తేది: 30-10-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్, SBI, SARB-1, కోఠి, హైదరాబాద్